# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 03-05-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ప్రధానమంత్రి నరేంద్రమోదీతో అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్స్ ఈరోజు సమావేశమయ్యారు.
- న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన భాగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు.
- ఆధ్యాత్మిక సంస్థలు తత్వశాస్త్రానికి కేంద్రంగా నిలుస్తాయని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా అన్నారు.
- గోవాలో ఈ రోజు జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రణాలు కోల్పోయారు.
- మీడియా వినోద రంగంలో ఐఐసీటీతో ప్రముఖ సంస్థలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.
-

======================

భారతదేశం, అంగోలా దేశాలు వ్యవసాయం, సాంప్రదాయ వైద్యం సహా వివిధ రంగాలలో ఈరోజు అనేక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్స్ సమావేశమై ప్రతినిధి స్థాయి చర్చల జరిపారు. అంగోలా భద్రతా దళాల ఆధునీకరణ కోసం 200 మిలియన్ డాలర్ల డిఫెన్స్ సహాయాన్ని అందించనున్నామని ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. రక్షణ రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య ద్వైపాక్షి చర్చలు జరిపామని ఆయన పేర్కొన్నారు.

======================

ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని, దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధానమంత్రితో ఈ రోజు సమావేశమై... అనంతరం సంయుక్త పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని నరేంద్రమోదీ ప్రస్తావించారు. "ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని.. పహల్గాం దాడి నేపథ్యంలో ఖండంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికిందని.. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటిస్తూ...

(వాయిస్ 31 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన భాగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ రోజు ఏర్పాటు చేసిన మొదటి జాతీయ మధ్యవర్తిత్వ సమావేశం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ... మధ్యవర్తిత్వం ద్వారా న్యాయం అందించడం వేగవంతం అవుతుందని, పరిశీలనలో ఉన్న నిర్దిష్ట కేసులో మాత్రమే కాకుండా ఇతర కేసులలో కూడా పెద్ద సంఖ్యలో వ్యాజ్యాల భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు. మధ్యవర్తిత్వం సంభాషణ, అవగాహన, సహకారాన్ని పెంపొందిస్తుందని రాష్ట్రపతి పేర్కొంటూ.....

(వాయిస్ 35 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

భారతదేశం మీడియా, వినోద రంగాలలో ప్రపంచ నాయకత్వాన్ని వహించగలదని కేంద్ర సమాచార ప్రసార శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ముంబైలో ఈరోజు జరిగిన వేవ్స్ సదస్సు సందర్భంగా గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ సహా 7 గ్లోబల్ సంస్థలు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ (ఐఐసీటీ)తో పలు అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఐఐటీ, ఐఐఎంల మాదిరిగానే ఐఐసీటీ కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఐఐసీటీ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్‌కు జాతీయ కేంద్రంగా మారనుందని కేంద్రమంత్రి వెల్లడిస్తూ....

(వాయిస్ 32సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

దేశవ్యాప్తంగా కమ్యూనిటీ రేడియోలు చేస్తున్న పనిని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ ప్రశంసించారు. అలాగే అన్ని కమ్యూనిటీ రేడియోలు దేశ సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఈరోజు ముంబైలో జరుగుతున్న వేవ్స్ సదస్సులో జరిగిన కమ్యూనిటీ రేడియో సమ్మేళన్ ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ కమ్యూనిటీ రేడియో ప్రజలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = =

గోవాలోని బిచోలిమ్‌లోని షిర్గావ్ గ్రామంలో ఈరోజు జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా గాయపడ్డారు. శ్రీ లైరాయ్ జాతర ఉత్సవంలో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. గాయపడిన వారు బిచోలిమ్ హెల్త్ సెంటర్, మాపుసా జిల్లా ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

షిర్గావ్‌లో జరిగిన  ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు రాష్ట్రపతి సంతాపం తెలిపారు. ఈ తొక్కిసలాటలో ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేస్తూ... బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఆధ్యాత్మిక సంస్థలు తత్వశాస్త్రానికి కేంద్రంగా నిలుస్తాయని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా అన్నారు. ఈరోజు చెన్నై సమీపంలో జరిగిన 6వ అంతర్జాతీయ సైవసిద్ధాంత సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శైవ సిద్ధాంతం కేవలం తత్వశాస్త్రం మాత్రమే కాదని, తమిళనాడు ప్రజల సంస్కృతిలో ఇమిడిపోయిందన్నారు. పవిత్ర కళలు, దేవాలయాల ద్వారా ఇది తత్వశాస్త్రాన్ని పోషించిందని అన్నారు.

(వాయిస్ 25 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = =

పాకిస్తాన్ నుండి దిగుమతులను భారతదేశం తక్షణమే నిషేధించాలని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఒక ప్రకటనలో పేర్కొంది. పాకిస్తాన్‌లో ఎగుమతి చేసే అన్ని వస్తువుల రవాణాను జాతీయ భద్రత దృష్ట్యా నిలిపి వేస్తామని పేర్కొంది. ఈ నిషేధానికి ఏదైనా మినహాయింపుకు ప్రభుత్వ ఆమోదం అవసరమని వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

భారతదేశంలోని మొట్టమొదటి హై-స్పీడ్ రైలు కారిడార్ పురోగతిని సమీక్షించడానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు ముంబైలోని బాంద్రా - కుర్లా కాంప్లెక్స్  వద్ద ఉన్న బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ సైట్‌ను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ... ప్రతిష్టాత్మక ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడివుందని స్పష్టం చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో భాగంగా ఈరోజు బెంగళూరు వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత బ్యాటింగ్ చేస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 11 ఓవర్లు పూర్తయ్యే సరికి 1 వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

వాయువ్య భారతదేశంలోని అనేక ప్రాంతాలలో రాబోయే 4 నుండి 5 రోజుల వరకు ఉరుములు, మెరుపులు, వడగళ్ల వానలు, ఈదురు గాలులతో కూడిన వర్షపాతం ఉంటుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. తూర్పు  మధ్య భారతదేశంలో ఈనెల 6వ తేదీ వరకు ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఎక్కువగా ఉండనున్నాయని పేర్కొంది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో వడగళ్ల  వానలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఈ నెల 9వ తేదీన జరగనున్న "రష్యా విక్టరీ డే" పరేడ్‌లో  రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్థానంలో సంజయ్ సేథ్ రష్యాను సందర్శిస్తారని ఆ శాఖ తెలిపింది. అలాగే ఈ వేడుకకు హాజరు కావాల్సిందిగా రష్యా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించిందని విదేశాంగ మంత్రిత్వ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = =

డిజిటల్ కంటెంట్ భవిష్యత్‌ను రక్షించడానికి సాంకేతికత, చట్టం, అమలు సంస్థలు  ప్రజా అవగాహన కలిసి పని చేసే ఐక్య ఫ్రంట్ అవసరమని ఆనంద్ అసోసియేట్స్‌కు సంస్థ ప్రవీణ్ పేర్కొన్నారు. సాంకేతికత ద్వారా కంటెంట్‌ను కాపాడుకోవడం " WAVES 2025” అనే అంశంపై ప్యానెల్ చర్చ జరిగింది. ఈ చర్చలో డిజిటల్ కంటెంట్ విషయంలో ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తాయించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = = =